# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ - 533 001.

ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547

ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

| సంపుటి - 43 | అక్టోబరు - 2021 | సంచిక -3 |
|---|---|---|

## క్రైస్తవుడగుటకు నేనేమి చేయవలెను?

నేను క్రైస్తవుడను కాగోరుచున్నాను. అయితే నేనేమి చేయవలెను? అనే ప్రశ్నను మా శ్రోతలనేకులు వ్రాసారు. సత్యవాణిని విని అనేకులు క్రైస్తవులయినందుకు, క్రైస్తవులు కాగోరుచున్నందుకు మేము దేవునికి వందనములు చెల్లించుచున్నాము.

యేసుక్రీస్తు మానవుల కేర్పరచియిచ్చిన రక్షణ మార్గమును ప్రజలకు విపులముగా బోధించుటకే లోకమందంతట క్రీస్తు సంఘములు కృషి చేయుచున్నవి. క్రీస్తు సంఘములు సమర్పించుచున్న కార్యక్రమమగు సత్యవాణి కూడ ప్రజలకు రక్షణమార్గము ఇప్పుడు ప్రతి దినము టి.వి. ద్వారా ప్రసారము చేయుచున్నది. ఈ కార్యక్రమము యెడల లక్షలకొలది మా శ్రోతలు చూపించుచున్న ఆదరాభిమానములకై నేను వారికి కృతజ్ఞత చెల్లించుచున్నాను. యేసుక్రీస్తు ఉచితముగా అనుగ్రహించు రక్షణలో అనేకులు పాల్పొందగలుగునట్లు ప్రతి సందేశము చివర, రక్షణ మార్గమును తెలియజేయుచునే యున్నాము.

ఒకడు రక్షణ పొందుటకు ఏమి

చేయవలెనో, క్రైస్తవుడగుటకు కూడా అదే చేయవలెను. అంటే రక్షణ సువార్త యిచ్చు ఆజ్ఞలకు ఒకడు లోబడిన యెడల దేవుడతని పాపములను క్షమించి రక్షించును; అతడు క్రైస్తవుడగును; క్రీస్తు సంఘు సభ్యుడగును.

క్రైస్తవుడనగా క్రీస్తు శిష్యుడు, క్రీస్తుకు చెందినవాడు, క్రీస్తులో యున్నవాడు, రక్షింపబడినవాడు, క్రీస్తు సంఘ సభ్యుడని లేఖనములు బోధించుచున్నవి. అయితే ఒకడు క్రైస్తవుడెట్లగును? యెవడైనను క్రైస్తవుడు కావలెనంటే మొదట అతడు దేవుని గూర్చియు, యేసుక్రీస్తును గూర్చియు సువార్తను వినవలెను (రోమా 10 : 17). అతడు దేవునియందును, యేసుక్రీస్తునందును విశ్వాసముంచవలెను. "మీరు మీ పాపములలోనే నశింతురు" అని ఆయన చెప్పెను (యోహాను 8:24). ఒకడు యేసు ప్రభువు నందు విశ్వాసముంచిన తరువాత, తన పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను. యేసు ప్రభువు నందు విశ్వాసము కలిగియు, తన పాపపు జీవితమును మార్చుకొనుటకు ఇష్టపడనివాడు క్రైస్తవుడు కాజాలడు, అందుకే, "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరు అలాగుననే నశింతురు" అని యేసు చెప్పెను (లూకా 13:5). "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచిచూడనట్లుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" అని అపొ.పౌలు హెచ్చరించెను (అపొ.కా.17:30). "మీరు మారు మనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని అపొ. పేతురు తెలియ జేయుచున్నాడు (అపొ.కా.2 :38).

దీనిని బట్టి మానవులు తమ పాపముల విషయమై మారుమనస్సు నొందుట ఎంత ప్రాముఖ్యమో లేఖనములు తెలియజేయుచున్నవి, విశ్వాసము లేకుండ ఒకడు దేవునికి

ఇష్టుడై యుండుట అసాధ్యము (హెబ్రీ 11:6). అట్లే పాపముల విషయమై మారుమనస్సు లేకుండిన యెడల కూడ దేవునికి ఇష్టుడై యుండుట అంతే అసాధ్యము, సరిగదా "మారుమనస్సు అక్కర లేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సు పొందు ఒక్కపాపి విషయమై పరలోక మందు ఎక్కువ సంతోషము కలుగు నని" యేసుక్రీస్తు బోధించెను (లూకా 15:7). యేసుక్రీస్తు పాపులను పిలువ వచ్చెను. అందరు మారుమనస్సు పొంద వలెనని కోరుచు దేవుడు మన యెడల దీర్ఘశాంతము కలిగియున్నాడు (మార్కు 2:17; 2పేతురు 3:9). "మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని" యేసు చెప్పెను (మత్తయి 18:3). గనుక ఒకడు క్రైస్తవుడు కావలెనన్న, రక్షణ పొందవలె నన్న అతడు తన పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను.

మారుమనస్సు పొందుట యనగా తన గత పాపములను విసర్జించుట మాత్రమే కాదుగాని, అటు తరువాత దేవుని పనిని చేయుదునని కూడ నిశ్చయించుకొన వలెను. మారు మనస్సు అనగా, పాపము నుండి మరలి దేవుని తట్టు తిరిగి, ఆయన మార్గములో నడుచుకొనుట. క్రైస్తవుడు కాగోరువాడు తన పాపముల విషయమై మారుమనస్సు నొందవలెను.

యేసుక్రీస్తు నందు విశ్వసించి, తన పాపముల విషయమై మారు మనస్సు పొందినవాడు క్రీస్తు నందలి విశ్వాసమును మనుష్యుల యెదుట ఒప్పుకొనవలెను, "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కల్గునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" అని లేఖనములలో వ్రాయబడి యున్నది (రోమా 10:9, 10). ఒకడు ప్రభువును గూర్చిన విశ్వాసమును

బహిరంగముగా ఒప్పుకొననిదే అతడు విశ్వాసియెూ కాదో మనమెట్లు తెలిసికొనగలము? యేసుక్రీస్తునందు రహస్యముగా విశ్వసించువాడు క్రైస్తవుడు కాజాలడు. సమాజమునకు గాని, కుటుంబ సభ్యులకు గాని, ప్రభుత్వమునకు గాని జడిసి క్రీస్తునందలి విశ్వాసమును బహిరంగముగా ఒప్పుకొననివారు క్రైస్తవులు కాజాలరు. యేసుక్రీస్తు కాలములో యూదుల "అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయ బడుదుయేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పు కొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" యని యోహాను 12:42, 43లో వ్రాయబడి యున్నది.

అందుకే యేసు, "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోక మందున్న నాతండ్రి యెదుట నేనును ఎరుగనందును" అని ప్రకటించెను (మత్తయి 10:32,33). నీవు క్రైస్తవుడవుకాగోరుచున్న యెడల యేసు ప్రభువని, దేవుని కుమారుడని నీవు నమ్ముచున్నట్లు లోకానికి తెలియ జేయుము. నీవు మనుష్యుల మెప్పుకంటె దేవుని మెప్పును అపేక్షించువాడవయిన యెడల నీవు తప్పక ఆపనిని చేయగలవు.

నీవు విశ్వసించి, మారుమనస్సు పొంది, ఒప్పుకొనిన తరువాత క్రైస్తవుడ వగుటకు ఇంకా ఒకే ఒక్క పనిని చేయవలెను: బాప్తిస్మము పొందవలెను. నీ విశ్వాసము, మారుమనస్సు, ఒప్పు కోలును బట్టి క్రీస్తులో ప్రవేశించుటకు సంసిద్ధుడవుగా యున్నావు. వాటిని బట్టి బాప్తిస్మము నిన్ను క్రీస్తులోనికి ప్రవేశింప జేయును. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించు కొని యున్నారు" అని గలతీ 3:27లో వ్రాయబడి యున్నది. క్రీస్తును ధరించు కొనిన వాడే క్రైస్తవుడు. ఒకడు

బాప్తిస్మము పొందినప్పుడు మాత్రమే క్రీస్తును ధరించుకొనును, క్రీస్తువంటి వాడగును గాని అంతకు ముందు కాదు. మరల బాప్తిస్మము పొందినప్పుడే ఒకడు క్రీస్తులో ప్రవేశించును గాని అంతకు ముందుకాదు. అందుకే, "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మన మందరమును ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితి మని మీరెరుగరా?"యని అపో.పౌలు రోమా 6:3లో ప్రకటించెను. బాప్తిస్మము ద్వారా ఒకడు క్రీస్తులో ప్రవేశించును. క్రీస్తులో యున్నవాడే క్రైస్తవుడు గాని ఆయనకు వెలుపల యున్నవారు కాదు. గనుక నీవు క్రైస్తవుడవు కాగోరుచున్న యెడల బాప్తిస్మము, అనగా నీటిలో ముంచడము పొందవలెను.

రక్షింపబడినవాడే క్రైస్తవుడు. ఒకడు బాప్తిస్మము పొందినప్పుడు రక్షించబడును. "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును" అని యేసు పలికెను (మార్కు 16:16). దీనిని బట్టి ఒకడు నమ్మి బాప్తిస్మము పొందకుండిన యెడల అతడు రక్షించ బడలేదని మనము గ్రహించుకొన గలము. నీవు నమ్మినంత మాత్రము ననే క్రైస్తవుడవు కాలేవు. దయ్యములు నమ్మి వణకుచున్నవి (యాకోబు 2:19). నీ విశ్వాసమునకు బాప్తిస్మము ద్వారా విధేయత చూపించని యెడల, నీ విశ్వాసము ఒంటిగా నుండి మృతమైనదగును (యాకోబు 2: 7). నీవు రక్షింపబడవలెనంటే, క్రైస్తవ... కావలెనంటే బాప్తిస్మము పొందు...

పాపక్షమాపణ నొందిన ... క్రైస్తవుడు. విశ్వసించిన వాడు మారు మనస్సు పొంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు అతని పాపములు క్షమించబడునని అపో.కా. 2:38 బోధించుచున్నది. మరల, బాప్తిస్మములో ఒకని పాపములు కడిగివేయబడు నని అపో.కా. 22:16లో చెప్పబడి యున్నది. గనుక నీవు క్రైస్తవుడవు కావలెనంటే, పాపక్షమాపణ పొందవలె నంటే బాప్తిస్మము పొందుము.

క్రీస్తుసంఘములో యున్నవాడు క్రైస్తవుడు. అయితే రక్షింపబడినవారిని

మాత్రమే ప్రభువు తన సంఘముతో చేర్చును అని అపొ.కా. 2:47లో వ్రాయబడి యున్నది. నీవు నిజముగా క్రైస్తవుడవు కాగోరుచున్న యెడల యేసును నమ్మి, మారుమనస్సు బొంది, ఆయనను ఒప్పుకొని, ఈనాడే బాప్తిస్మము పొందుము. నీకు దగ్గరగా యున్న క్రీస్తు సంఘస్థులకు గాని, మాకు గాని నీ కోరికను తెలియజేసిన యెడల నీకు బాప్తిస్మమిచ్చుటకు మేము సంతోషముతో సహాయపడ గలము.

## యేసుక్రీస్తు దేవుని కుమారుడని నీవేల నమ్మవలెను

యేసుప్రభువు దేవుని కుమారుడని నీవు విశ్వసించని యెడల ఈ వ్యాసము నీకొరకై వ్రాయబడినది. యేసు సామాన్య మానవులకంటెను, ప్రవక్తల కంటెను మిన్నయైనవాడని సూచించు అనేక రుజువులున్నవి. సరిగదా ఆయన అన్ని విషయముల లోను దేవుని కుమారుడై యుండెను. ఆయన నట్టి రీతిగా నీవంగీకరించు నిమిత్తము ఈ దిగువ అనేక కారణము లీయబడినవి.

**1. యేసు ఆది నుండియు దేవునితో నుండెను.** ఆదికాండము 1:26లో ఈ విధముగా నున్నది : "దేవుడు – మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము". ఆది యందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను అని యోహాను 1:1లో వ్రాయబడెను. ఆ వాక్యమే యేసుక్రీస్తు అని సూచింప బడెను (యోహాను 1:14).

**2. యేసును గూర్చి ప్రవచనములలో పలుకబడెను.** యెషయా 53 లో క్రీస్తును గూర్చి అతివిశదముగ ప్రవక్త వివరించెను. అపొస్తలుల కార్యములు 8వ అధ్యాయములో నపుంసకుడొకడు యెషయా 53 చదువుట గమనించి ఫిలిప్పు నోరు తెరచి ఆ లేఖనముల ననుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను. దీనిని బట్టి యెషయా

ముందుగనే క్రీస్తును గూర్చి ప్రవచించె నని గుర్తుగుచున్నది. అట్టి ప్రవచనము లనేకములు పాతనిబంధనలో గలవు.

**3. యేసు ఒక కన్యకు జన్మించెను.** అందువలన యేసుకు భూసంబంధమైన తండ్రి లేదు. అయితే దేవుడు ఆయనకు తండ్రి. పరలోక మందున్న తన తండ్రిని వదలి ఆయన మనుష్య రూపము దాల్చి, తన్ను తాను తగ్గించుకొని ఒక కన్య గర్భమున అద్భుతరీతిగ జన్మించెను. ఇది కూడ ఆయన గూర్చి చెప్పబడిన ప్రవచన ముల నెరవేర్పే (మత్తయి 1:18-25, యెషయా 7:14).

**4. యేసు ఒక పరిపూర్ణ మానవుడు.** ఏ పాపము లేక పవిత్ర జీవితమును జీవించిన మానవుడా యన ఒక్కడు మాత్రమే. క్రీస్తు యొక్క అడుగుజాడలయందు మనమును నడుచుకొనవలయును. ఆయన పాపము చేయలేదు. ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు అని పేతురు చెప్పెను (1 పేతురు 2:21, 22). పాపములేని జీవితమును బట్టి పాపుల కొరకు ఆయన బలిచేయబడి ఈ లోకమునకు నిరీక్షణ నొసంగెను (యోహాను 3:5).

**5. ప్రవచనములను నెరవేర్చుట కొరకు యేసు వచ్చెను.** "ధర్మశాస్త్రము నైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు నెరవేర్చుటకే గాని, కొట్టివేయుటకు నేను రాలేదు" అని యేసు చెప్పెను (మత్తయి 5:17).

**6. యేసు అనేక అద్భుతము లను చేసెను.** ఆయన రోగులను బాగు చేసెను. చెవిటివారు వినునట్లును, మూగవారు మాట్లాడునట్టును, కుంటి వారు నడువగల్గునట్టును, చనిపోయిన వారు లేవగల్గునట్లును ఆయన చేసెను. ఆయన అన్నిరకముల రోగములను బాగుచేసెను. జనసమూహముల కాహారమును అద్భుతముగ నిచ్చెను. నీటి మీద నడచెను. అనేకులు ఆయన చేసిన సూచక క్రియలను చూచి ఆయన నామమందు విశ్వాసముంచిరి (యోహాను 1:23).

**7. యేసు దేవుని కుమారుడని** ఆయన శిష్యులు ఒప్పుకొనిరి. "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని పేతురు ఆయనను గూర్చి ఒప్పుకొనెను (మత్తయి 16:16). అనేకులాయనను ఒప్పు కొనిరి.

**8. యేసు దేవుని కుమారుడని** దయ్యములు కూడ ఒప్పుకొనెను. దయ్యములు నీవు దేవుని కుమారుడవని కేకలు వేసి అనేకులను వదలిపోయెను. ఆయన క్రీస్తు అని వాటికి తెలిసియుండెను. గనుక ఆయన వాటిని గద్దించి వాటిని మాట్లాడనీయలేదు (లూకా 4:41).

**9. అనేకులు యేసును దేవుని** కుమారుడని చెప్పిరి. "నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు, తండ్రి ప్రతిష్టచేసి ఈ లోకములోనికి పంపిన వానితో నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?" (యోహాను 10:36).

**10. యేసు దేవుని కుమారుడని** ఋజువుపరచెను. దేవుని కుమారుడు మహిమపరచబడునట్లు ఆయన చనిపోయిన లాజరును బ్రతికించెను (యోహాను 11:44).

**11. యేసు తన కుమారుడని** దేవుడు ఒప్పుకొనెను. "ఈయన నా ప్రియకుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాటలను వినుడి" (మత్తయి 17:5).

**12. యేసు మృతులలో నుండి** పునరుత్థానుడయ్యెను. ఆయన మృతులలో నుండి పునరుత్థానుడైనందున, పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెనని చెప్పబడెను (రోమా 1:7).

**13. యేసునందు విశ్వాస** ముంచెడి వారికి ఆయన జీవమిచ్చును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" (యోహా 20:31).

**14. యేసు మరల రాబోవు** చున్నాడు. "నేను మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును" అని ఆయన చెప్పెను

(యోహాను 14:3).

**15. యేసు దేవుని కుమారుడని సామాన్య చరిత్ర కూడ నిరూపించు చున్నది.**

**16. యేసు నిన్న, నేడు నిరంతరము జీవించువాడై యున్నాడు.** యేసును గూర్చిన అనేక ఋజువుల నిక్కడ వ్రాయుటకు నిజానికి స్థలము చాలదు. అయితే పైనుదహరించిన వాటిని నీవు పరిశీలించుము. యేసు ప్రభువు దేవుని కుమారుడని నీవు నమ్ముచున్నావా? అయితే ఆయనను ఒప్పుకొనుము (మత్తయి 10:32). ఆయన నీ రక్షకుడగునట్లును, ఆయన ద్వారా నిత్యజీవపు నిరీక్షణ నొందగల్గునట్లును, ఆయనకు నీవు లోబడుము (అపొ.కా. 2:38; మార్కు 16:16; కొలస్స 1:27).

–జె.సి. ఛోట్

# మార్పుజెందుట

మార్పుజెందుట అనగానేమి? అది ఎందుకు అవసరం? ఒక వ్యక్తి మార్పుజెందినపుడు ఖచ్చితంగా యేమి జరుగును? ఈ ప్రశ్నలకు బైబిలు కరక్ట్ జవాబులనిచ్చుచున్నది.

కన్వర్షన్‌లో నిజానికి మార్పు కనబడతాది. ప్రకృతిలో అనేక మార్పులు మనం చూస్తూ యుంటాము. కర్ర నుండి పేపరు తయారు చేస్తారు. బొగ్గు ముక్కను డైమండ్‌గా మార్పు చేయవచ్చును.

ఆత్మీయ విషయాల్లో పాపపు జీవితం నుండి నీతి గల జీవితానికి మార్చబడడం కన్వర్షన్ అని చెప్పుకో వచ్చును. మత్తయి 18:3లో యేసు, "మీరు ప్రవేశింపరు" అని చెప్పారు.

ఏదైనా ఒక పురుషుడు గాని, స్త్రీగాని మార్పుజెందితే వారి జీవితంలో ఒక విధమైన కరువు సంభవిస్తాది. అది ఆహారవిషయమైన కరువు కాదుగాని భావములోను, ప్రయోజనములోను కనబడ్తావి. సర్వ శక్తుడైన దేవుడు తన వాక్యము ద్వారా ఒకని ఆత్మను కదలించగా అతని అంతరాత్మ బాధింపబడుట ఆరంభ మగును. అప్పుడతడు, "నా పాపము

ను గూర్చి నేనేమి చేయాలి? యని ప్రశ్నించుకొనును.

అతని ఆత్మ నిస్సహా స్థితిలో పడును. చివరి దశకు వచ్చేశాం. ఇహ లోక సంబంధ వినోదములు, సుఖములు అర్ధరహితమగును. చివరకు మనం దేవునితో సమాధాన పడువరకు మనకు శాంతియుండదు, విశ్రాంతియుండదు. ఈలోక దుష్ట శక్తులను గూర్చి తెలిసికొనుచు, దేవుడు లేకుండా మనం యేమీ చేయలేము. మనం నశించిపోతాం, మనం మార్పుజెందాలి.

మా[illegible]ందుటలో 1) హృదయ మార్పు కావాలి. యిది విశ్వాసము ద్వారా సాధ్యమగును (అపొ.కా. 15:9) 2) భక్తిలో మార్పు అవసరం. క్రీస్తును ఇతరుల ఎదుట ఒప్పుకొనుటలో యిది సాధ్యమగును (రోమా 10:9,10; అపొ.కా. 8:37). 3) స్థితిలో మార్పు బాప్తిస్మము పొందుటలో మనస్థితి, సహవాసములో మార్పు కలుగును (గలతీ 3 :26,27).

మార్పు అవసరం ఎందు కనగా మార్పుజెందని పాపులు దేవునికి పనికిరారు, దేవునిచే అంగీకరింప బడరు. పాపులు పరిశుద్ధులుగా మారాలి. యిది ఒక గొప్ప క్రియ. దీనిని దేవుడు మాత్రమే చేయగలరు.

నేను దేవుని వైపుమార్రి, ఆయనను తెలిసికోవాలంటే నేను మొట్టమొదట దేవుని వెదకి ఆయన అజ్ఞలను గైకొనాలి. దేవుని ఏకైక కుమారుడగు యేసుక్రీస్తు మన నిమిత్తము భువి నుండి దివికి సుదీర్ఘ ప్రయాణం చేసారు.

"ఏలయనగా మనమింకను పాపులమై యుండగా క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు చని పోయెను" (రోమా 5:6). ఆయన సిలువపై వ్రేలాడుచు తన రక్తాన్ని, ప్రాణాన్ని ధారబోసారు. ఎందువలన? మారుమనస్సుపొంది, ఆయనకు విధేయులైన వారందరినీ రక్షించుటకు. నీవు మార్పుజెందావా? క్రీస్తునందు విశ్వాసముంచి, మారుమనస్సుపొంది బాప్తిస్మము పొందుము. అప్పుడు నీ జీవితం మార్పుజెందును

-బిల్‌డిల్లాన్

# పెంతెకొస్తుకు ముందు క్రైస్తవులుండిరా?

అపొస్తుల కార్యములు రెండవ అధ్యాయములో చెప్పబడిన పెంతెకొస్తు కు ముందు క్రైస్తవులుండిరా? యని ఒకాయన అడిగారు. క్రైస్తవుడు అను పదము క్రొత్తనిబంధనలో మూడు మార్లు మాత్రమే యున్నవని బైబిలు విద్యార్థులందరు ఎరిగియున్న సంగతే. "వారు కలిసి యొక సంవత్సర మంతయు సంఘములో యుండి బహుజనులకు వాక్యము బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపొ.కా. 11:26). "అందుకు అగ్రిప్ప ఇంత సులభముగా నన్ను క్రైస్తవునిచేయ జూచుచున్నావే అని పౌలుతో చెప్పెను" (అపొ.కా. 26:28). "ఎవడైనను క్రైస్తవు డైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" (1 పేతురు 4:16).

అపొ.కా. 11:26లో శిష్యులు క్రైస్తవులు అను పదములు సరిసమాన ముగా వాడబడినవి. క్రైస్తవుడు అను పదమును వెబ్‌స్టర్ డిక్షనరీ ఈలాగు నిర్వహించుచున్నది. "యేసుక్రీస్తు బోధలలో విశ్వాసముంచు వాడు, శిష్యుడు, క్రైస్తవుడు అనుపదము వాడుకలోనికి రాకముందు నుండే ఆయనయందు విశ్వాసముంచువారు శిష్యులని పిలువబడిరి (అపొ.కా. 11:29).

యేసుప్రభువు యొక్క అనేకు లైన శిష్యులు అపొ.కా. 2లో చెప్పబడిన పెంతెకొస్తుకు ముందే ఆయనను వెంబడించు వారు శిష్యులుగానే యుండిరి (అపొ.కా. 1:15). క్రీస్తు సంఘము స్థాపించబడిన తరువాత కూడ శిష్యులు అనుపదము వాడుక లోనే యుండెను. అపొ.కా. 11:26లో మొట్టమొదటగా క్రైస్తవుడు అను పదము వాడబడే సరికి సంఘము స్థాపించబడి ఇంచుమించు పది సంవత్సరములాయెను. అప్పటి వరకు వారు శిష్యులని పిలువబడే వారు.

శిష్యులు, క్రైస్తవులు అను పదములు ఒకదానికొకటి అపొ.కా.

11:26 వరకు వాడబడుచునే యుండెను. యేసు యొక్క పరిచర్య కాలమంతటిలోను ఆయన శిష్యులు ఆయనతోనే యుండిరి. ఆయన కల్వరి సిలువపై మరణించిన తరువాత కూడ వారు నమ్మకముగా ఆయనను వెంబడించిరి. పెంతెకొస్తుకు ముందువారు శిష్యులు అనబడిరి. అపొ.కా. 11:26 నుండి వారే క్రైస్తవులనబడిరి

-లూయిస్ రష్మోర్

## అపొ.కా.16:30-33

"ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షింపబడుదురు" ఫిలిప్పయి చెరసాల అధిపతి రక్షింపబడుటకు నేనేమి చేయవలెనని పౌలు సీలాలనడిగినప్పుడు అతనికి వారిట్లు జవాబిచ్చిరి: "ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ యింటివారును రక్షింపబడుదురు" (అపొ.కా. 16:30, 31). వారిచ్చిన జవాబులో మారుమనస్సు ఒప్పుకోలు బాప్తిస్మము ఎందుకు చెప్పబడలేదు?

అందరికీ రక్షణ సంకల్పము ఒక్కటే అయినను (ఎఫెసీ 4:4-66); వివిధ ప్రజలకు వివిధ రీతులుగా జవాబియ్యబడినట్లు మనకగుపడును. రక్షణ సంకల్పములో వారున్న స్థితిని బట్టి వారికీయబడిన జవాబులు వేర్వేరుగా అగుపడును. ఫిలిప్పయి చెరసాల అధిపతి ఒక అన్యుడు, విగ్రహారాధికుడు. అతడు యేసునందు విశ్వాసి కాదు. అందువలన విశ్వాసము లేకుండా తాను రక్షణ సంకల్పములో ముందుకు వెళ్లలేడు. గనుక పౌలు సీలాలు "అతనికిని అతని ఇంటనున్న వారందరికినీ దేవుని వాక్యము బోధించిరి" (అపొ.కా. 16 :32). వాక్యమును విన్నతరువాత అతడు అతని కుటుంబము యేసు నందు విశ్వాసముంచిరి. ఏలయనగా "వినుట వలన విశ్వాసము కలుగును" (రోమా 10:17). విశ్వసించిన తరువాత వారు ఇంకేమి చేయాలి? మారుమనస్సు పొందాలి. "రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొని వచ్చి వారి గాయములు కడిగెను"

అంటే మారుమనస్సు పొందెను! (అపొ. కా. 16:33). "వెంటనే అతడును అతని యింటి వారును బాప్తిస్మము పొందిరి" (33వ). ఈ మనుష్యుడు, అతని యింటివారు విశ్వసించేవరకు తదుపరి రక్షణ షరతులను అతనికి తెలియజేయనక్కర్లేదు.

అపొ.కా. 2:37, 38లో పెంతెకొస్తునాడు యూదులు అపొస్తలులను అదే ప్రశ్న అడిగినప్పుడు వారికీయబడిన జవాబు వేరుగ యున్నది. అది ఇంకొక రక్షణ సంకల్పము కాదు గాని, ఆ ప్రశ్న అడిగే సరికి వారు అప్పటికే విశ్వసించారు. వారు యేసును గూర్చి విన్నారు విశ్వసించారు. గనుక వారు మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందాలని హెచ్చరించబడ్డారు. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ. కా. 2:38) యని చెప్పబడగా ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది బాప్తిస్మము పొందిరి (అపొ. కా. 2:47).

రక్షింపబడాలంటే అవిశ్వాసులు యేమి చేయాలి? సువార్త వినాలి, విశ్వసించాలి, మారుమనస్సు పొందాలి, ఒప్పుకోవాలి, బాప్తిస్మము పొందాలి (రోమా 10:17; మార్కు 16:16; అపొ.కా. 2:38; 22:16; రోమా 10:9,10). మారుమనస్సు పొందిన విశ్వాసులు బాప్తిస్మము పొందిన తరువాత యేమిచేయాలి? వారు విశ్వాసములో నిలకడగా యుండాలి (అపొ.కా. 2:42; 14:22).

అపొ.కా. 2:44లో శిష్యులు "విశ్వసించిన వారందరు" అని చెప్పబడియున్నది. వారందరు బాప్తిస్మము పొందిన వారైనను "విశ్వసించినవారు" అని చెప్పబడి యున్నది. బాప్తి స్మము పొందిన తరువాత ఫిలిప్పియి చెరసాల అధిపతి "దేవుని యందు విశ్వసించిన వాడై తన యింటి వారందరితో కూడ ఆనందించెను" అని చెప్పబడియున్నది (అపొ.కా. 16:34). బాప్తిస్మముపొందిన వారందరు విశ్వాసములో కొనసాగుచు యుంటారు, కొనసాగుచు విశ్వాసులై యుందురు.

-కెవిన్ మూర్

# యేసు ఎందుకు బాప్తిస్మము పొందెను?

ప్రజలు అనేక కారణములను బట్టి బాప్తిస్మము పొందుచున్నారు. వారు పసివారుగా యున్నప్పుడు తమ తలిదండ్రులు వారికి బాప్తిస్మమిప్పించిరి; వారిచుట్టు యున్నవారు బాప్తిస్మము పొంది ఏదో ఒక గుంపులో చేరు చున్నారు; బాప్తిస్మము పొందితే వారికి వ్యాపార లాభము కలుగును; దేవుని కృప వలనే మనము రక్షింపబడ్డామని చెప్పుటకు బాప్తిస్మము ఒక సూచన; రక్షణ పొందుటకు అది ఒక షరతు అను మొదలగు కారణములను బట్టి ప్రజలు నేడు బాప్తిస్మము పొందు చున్నారు. ఇట్టి కారణములను ఇంకను మనం అనేకములను చూపించ వచ్చును.

అయితే యేసు ఎందుకు బాప్తిస్మము పొందారు? బాప్తిస్మము ప్రాముఖ్యమని ఆయన తలంచారు కనుకనే యొర్దానులో యోహాను బాప్తిస్మమిచ్చుచున్న చోటకు 70-80 మైళ్లు ఆయన వెళ్లారు. యోహాను ఏ కారణము చొప్పున బాప్తిస్మమిచ్చు చున్నాడో దాని కొరకు యేసు బాప్తిస్మము పొందలేదు. అనగా యోహాను పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము ఇచ్చుచుండెను. "బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమై బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను" (మార్కు 1:4).

పాపక్షమాపణ నిమిత్తము యేసు బాప్తిస్మము పొందనవసరము లేదని యోహాను ఎరుగును. యేసు యోహాను యొద్దకు రాగా, "నేను నీ చేత బాప్తిస్మముపొంద వలసినవాడనై యుండగా నీవు నా యొద్దకు వచ్చు చున్నావా?" యని చెప్పి యేసును నివారింపజూచాడు (మత్తయి 3:13, 14). తాను పాపినని యోహాను

గ్రహించాడు. యేసు పాపి కాదని కూడ అతడు గ్రహించాడు.

యెరూషలేము, యూదయ ప్రాంతముల వారును, యొర్దాను ప్రాంతముల వారును తమ పాపములను ఒప్పుకొనుచు యోహాను దగ్గర బాప్తిస్మము పొందుచుండగా, యేసు మరి ఎందు నిమిత్తము బాప్తిస్మము పొందారు? యేసు ఈలాగు జవాబిచ్చారు : "ఇప్పటికి కానిమ్ము నీతి యావత్తు నెరవేర్చుట మనకు తగి యున్నది" (మత్తయి 3:15). నీతి యావత్తు జరిగించుట యనగా నీతి విధులన్నియు నెరవేర్చుట.

బాప్తిస్మము పొందుటకు యేసు నిరాకరించిన యెడల దేవుని సంకల్పమును నిరాకరించిన పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు కోవలో ఆయన యుండును (లూకా 7:30). మోషేధర్మశాస్త్రము బాప్తిస్మము ను ఆజ్ఞాపించలేదు. గాని సమీపముగా యున్న దేవుని రాజ్యమును ప్రకటించు టకును, పాపక్షమాపణ నిమిత్తమును ప్రజలకు బాప్తిస్మమియ్యవలెనని దేవుడు యోహానుకు ఆజ్ఞాపించిరి.

అయితే 21వ శతాబ్ధములో ప్రజలు ఎందుకు బాప్తిస్మము పొందాలి? ఏలయనగా 1) యేసు దానిని ఆజ్ఞా పించారు (మార్కు 16:16). 2) బాప్తిస్మము విశ్వాసము, మారుమనస్సు రక్షణలో ముడిపడి యున్నది (మార్కు 16:16; అపో.కా. 2:38). 3) బాప్తి స్మము లో ఒకడు ప్రభువు నామమున ప్రార్ధించును (అపో.కా. 22:16). 4) బాప్తిస్మములో ఒకడు యేసు రక్తము దరికి ఆత్మీయముగా చేరును (రోమా 6:3). 5) బాప్తిస్మములో మనము యేసు యొుక్క మరణం, సమాధి, పునరుత్థానములను చిత్రీకరించు చున్నాము (రోమా 6:2-4).

-జెర్రీ జెంకిన్స్

# స్తెఫనుకు అవసరమైనపుడు దేవుడెక్కడ వున్నారు?

స్తెఫను యొక్క పరిస్థితిలో నీవుంటే ఏలాగుంటాది? ఆ పట్టణము లో యున్న వేలమంది క్రైస్తవులలో నుండి అతడును మరి ఆరుగురు పురుషులును పరిచర్యచేయుటకు ప్రత్యేకముగా నియమించబడిరి (అపో.కా. 6:1-6). పరిచారకులలో ఒకనిగా అపొస్తలులు అతని నియ మించారు మిగతా ఆరుగురితో కలిసి బీదలైన విధవరాండ్రకు ఆహారము పంచి పెట్టే బాధ్యతయై యుండెను. ఈ పనిలో అతని నమ్మకత్వము వలన అపొస్తలులపై యున్న భారము తేలిక యైనది. అందువలన అనేకులు ప్రభువు పక్షమున చేర్చబడిరి (అపో.కా. 6:7).

ఇప్పుడు సత్యవిరోధులు స్తెఫను పై రాళ్లు రువ్వుచున్నారు (అపో.కా. 7:57-59). ఆ బాధ ఘోరమైనది. మరణం మరింత ఘోరమైనది, అది సంభవించుచున్నది. ప్రజల యొక్క బాధను నిర్వీర్యం చేయుటలో అతడు ప్రభువుకు నమ్మకముగా పనిచేసాడు. గాని స్తెఫను యొక్క బాధను నిర్మూలిం చడంలో ప్రభువు అతనికి సహాయం చేయలేదు. దుర్మార్గుల చేతిలో రాళ్లు రువ్వబడి అతడు చనిపోవుచున్నాడు.

“దేవుడంటూ ఒకరుంటే స్తెఫను చంపబడకుండా ఆ దేవుడు ఎందుకు సహాయం చేయలేదు? అని నిర్దేవు డొకడు అడిగాడు. దేవుడు నిజంగా స్తెఫనుకు సహాయం చేసారు. తనను చంపుచున్న వారి కొరకు ప్రార్థించే కృపను ఆయన స్తెఫనుకు దయ చేసారు.

క్రైస్తవులకు భూసంబంధమైన బాధల నుండి, హింసల నుండి రక్షణ యిస్తానని ప్రభువు వాగ్దానము చేయ లేదు. కొన్నిసార్లు ఆబాధను తొలగిస్తారు. మరికొన్ని సార్లు ఆ బాధను తట్టుకొనడానికి తన కృపను అనుగ్రహిస్తారు (1కొరింధి 12:9).

శత్రువులు రువ్విన రాళ్లు స్తెఫను శరీరాన్ని తీవ్రముగా గాయపరచాయి. గాని అతని విశ్వాసాన్ని ప్రేమను తొలగించ లేకపోయాయి. అతడు చనిపోవుచు, "మోకాళ్లూని ప్రభువా వారి మీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను. ఈ మాట పలికి నిద్రించెను" (అపొ.కా. 7:60).

దేవుడు స్తెఫనును విడిచి పెట్ట లేదు. కాలాంతమున ఆయన స్తెఫనును మృతులలోనుండి లేపి తనతో నిత్యము జీవించుటకు పరలోకమునకు కొని పోవును. "యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంట బెట్టుకొని వచ్చును" (1థెస్స 4:14). క్రైస్తవులను పరలోకములో నిత్యము కాపాడుదునని దేవుడు వాగ్దానము చేసారు : "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచి వేయును. మరణము ఇక ఉండదు. దు:ఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించిపోయెను" (ప్రకటన 21:4)

–రోయస్ ఫ్రెడరిక్

## పరిశుద్ధత ఆరాధన యొక్క ముఖ్యోద్దేశ్యము

దేవుని యొక్క ప్రేమను గూర్చి కృపను గూర్చి ఎక్కువ ప్రాధాన్యత మనం యిచ్చినను, దేవుని యొక్క పరిశుద్ధతను మనం నిర్లక్ష్యం చేసాము. "నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి" (1 పేతురు 1:16). ఈ మాట లేవీయ కాండము మనకు వర్ణించు చున్నది. ఇశ్రాయేలీయుల యెదుట దేవుని పరిశుద్ధ పరచలేనందున నాదాబు అబీహులు అవిధేయు లయ్యిరి (లేవీ 10:1,2). "పరిశుద్ధ దూతల సభలో ఆయన మిక్కిలి భీకరుడు, తనచుట్టునున్న వారందరి కంటే భయంకరుడు" (కీర్తన 87:7).

దేవుని పరిశుద్ధతను మనం ఎరుగుటలో ఆయన మచ్చలేనివాడని, దోషరహితుడని, పాపరహితుడని, పూర్తిగా నీతిమంతుడని మనం గ్రహిస్తాము. సత్యారాధన యొక్క ముఖ్యఉద్దేశ్యము యిది. మంచి పాటలు పాడడం, సంతోషముగా ఫీల్ అవ్వడం, మంచితలంపులు కలిగి యుండుటయే కాదు. ఆయన పరిశుద్ధత మనలను భక్తి పూర్వక భయము నకు నడిపించాలి. అది ఆరోగ్యదాయకం. దేవుని యొక్క మహోన్నత పరిశుద్ధతను చూచినప్పుడు యెషయా తన పాపపు తత్వాన్ని గూర్చి తనలో తాను కుమిలిపోయాడు (యెషయా 6: 1-6).

ఆటపాటలతో, సరదగా, చిలిపి చేష్టలతో దేవుని సన్నిధికి రావడం పరిశుద్ధతను గూర్చి అజ్ఞానము కలిగి యుండుటయే. విరిగి నలిగిన జీవితం, పాపపు ఒప్పుకోలును బట్టి యదార్థమైన ఆరాధన ఉత్పన్నమగును.

మనము ఆరాధించుటకు ఎప్పుడు సిద్ధపడియుండవలెను? హెబ్రీ 10:22 మన కొక సూచన యిచ్చుచున్నది. "మనసాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి యదార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. దేవుని సన్నిధానమునకు చేరుటకు కావలసిన వాటిని ఈ వచనములో గమనించుము.

**నిష్కల్మష హృదయము :** "ప్రోక్షింపబడిన హృదయము" మన ఆరాధన అంతా హృదయ పూర్వకముగా యుండాలి. అర్ధమనస్సు కలిగి యుండరాదు. మనస్సు లేని ఆరాధన ఆరాధన కాదు. అదొక నాటకం. వేషధారణ. మనలో పరిపూర్ణత లోపించినా మనస్ఫూర్తిగా దేవుని ఆరాధించాలి. అయితే నిష్కపటము లేకపోతే ఆయనను ఆరాధించిన యట్లవదు.

**నమ్మకత్వము :** "సంపూర్ణ

నిశ్చయత కలిగి" యుంటే నీతిమంతు లముగా తీర్చబడుదుము. యూదుల విషయానికి వస్తే యిది ధర్మశాస్త్రమును విడిచి పెట్టుట, మరియు శ్రేష్టమైన వాగ్దానముల కొరకు క్రొత్త నిబంధనను స్వీకరించుట యగును. గనుక మనము నిష్కపట హృదయంతో ఆరాధనకు వచ్చుటయే గాక, యేసు నందును క్రొత్తనిబంధన యందును స్థిరనిశ్చయత విశ్వాసము కలిగి యుండుట.

**వినయము :** "మనస్సాక్షికి కల్మషముతోచకుండునట్లు ప్రోక్షింప బడిన హృదయము గలవారము" అనగా వినయ విధేయతలు గల హృదయము. మన సర్వసమృద్ధితో వచ్చుట లేదు గాని యేసుక్రీస్తు రక్తముతో మాత్రమే దేవుని యొద్దకు చేరుకోగలము. దేవుని సన్నిధానములో మనం నిష్ప్రయోజకులము.

**పవిత్రత :** "నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యుండి" అనుదినము దేవుని కుమారుని యెదుట మన పాపములు ఒప్పు కొనుచు ఆయన రక్తములో కడుగ బడుచు యుందుము. జీవితం అంతా ఆరాధన కాదు గాని జీవితంలో చేయు నదంతా ఆరాధన యే. ప్రతిరోజు సాతాను కొరకు జీవించి ఆదివారమున దేవుని ఆరాధించ లేవు. మరియే దినమున ఆరాధించలేవు. నిష్కా పట్యము, నమ్మకత్వము, వినయము, పవిత్రత యివి ఆరాధనకు అవుసరం. దేవుడు నిత్యుడు, పరిశుద్ధుడు, మహిమగల వాడు, ఆరాధనీయుడు.

- క్లెరెన్స్ డిలోచ్.

## నా దేవుడు విఫలుడు కాడు

అపొస్తలుల కార్యములలోని మొదటి కొన్ని అధ్యాయములు మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘము యొక్క అభివృద్ధిని మనకు వర్ణించును. మొదటి దినముననే 3000 మంది బాప్తిస్మము పొందగా, వారితో అనుదినము మరి కొంతమంది చేర్చబడుచుండిరి (అపొ. కా. 2:41, 47). త్వరలో 5000 మంది పురుషులు కూడ వారితో చేర్చబడిరి (అపొ.కా. 4:4). వారు ధారాళముగా

విత్తారు, ధారాళముగా పంటకోసారు. "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను. మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి" (అపొ.కా. 6:7). చిన్న నేలలో కొద్దిగా విత్తుటకు, పెద్దపొలములో విస్తారముగా విత్తుటకును గొప్ప వ్యత్యాసమున్నది. గనుక వారు "ప్రతిదినము దేవాలయము లోను, ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించుచుంటిరి" (అపొ.కా. 5:42).

**దేవుని అదుపులో యుంటే అభివృద్ధి :** "దేవుని అదుపులో యున్నది అభివృద్ధి జెందును" అను మాటను నేను యిష్టపడతాను. దేవుని అదుపులో యున్న జీవితం ఆత్మీయముగా వృద్ధి జెందును, మరియు అతడు ఆత్మలను సంపాదించును (1పేతురు 2:2, 2తిమో 2:2, హెబ్రీ 5:12). మరియు దేవుని ఆధీనములో యున్న సంఘము సంఖ్యలో విస్తరించును. నిర్దేవులున్న చోట సంఘము విస్తరించదు.

ఇప్పుడు ప్రశ్నయేమంటే కొన్ని స్థానిక సంఘములు దేవుని ఆధీనములో యున్నవా? చాల సంఘములలో క్రొత్తగా చేర్చబడుచున్నవారు కనబడర ఏలయనగా సువార్తచాటుటలో ప పెద్దగా ప్రయత్నము చేయరు. సువా చాటే నాయకత్వలేమి, ఆత్మల సంపాదించే వారిలో కొరత వల్ల అభివృద్ధి కుంటుబడును. అట్టి ప్రదేశ లను దేవుడు కంట్రోలు చేయుచున్నట్ల యితే ఆయన విఫలుడయ్యే దేవుడ మనం తలంచాలి. దేవుడు విఫల డయ్యే దేవుడైతే ఆయన కంట్రోల కోల్పోయిన వాడవుతాడు. అయితే మన దేవుడు ఎన్నడు విఫలుడుకారు!

సిద్ధాంతపరంగా బలముగా యున్న సంఘము గాఢనిద్రలోనికి పోకూడదు. సిద్ధాంతపరంగా బలముగా యుండి, ఆత్మీయముగా మెలకువకలిగి, సువార్త ప్రకటనలో మృతులై యుండలేరు! అట్టిది అసాధ్యము. నేడు అభివృద్ధి సాధ్యము కాదని కొందరు తలంచవచ్చును. మానవ పారంపర్యములననుసరించిన అభివృద్ధి కాదు. దేవుని సువార్త విఫలం కాదు, ఎన్నడు కాదు. మీ సంఘము ఎవరి అదుపులో యున్నది?

–క్లేటన్ పెప్పర్